క్లుప్తంగా

మర్యాదపూర్వక కలయిక



విజయసాయిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం): నెల్లూరు వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థి వేణంబాకం విజయసాయి రెడ్డిని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నెల్లూరులో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనలతో వెంకటగిరి రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు.

ఈవీఎంలపై అవగాహన



ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ

సూళ్లూరుపేట: స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో గురువారం పట్టణంలోని వివిధ రాజకీయపార్టీలకు చెందిన నాయకులకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ఆర్డీఓ ఆర్ చంద్రముని ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. త్వరలో జరిగే సాధారణ ఎన్నికలకు సంబంధించి ఈవీఎంల పనితీరుపై అధికారులు అవగాహన కల్పించారు. వివిధ రాజకీయ పార్టీల నేతలు, అధికారులు పాల్గొన్నారు.

మల్లెసాగుతో లాభాలు



డ్రోన్ వినియోగంపై శిక్షణ ఇస్తున్న సిబ్బంది

కోట: ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంభిస్తే మల్లెసాగు ద్వారా అధిక లాభాలు గడించవచ్చని రక్షా భారత్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ రంగనాథన్ పేర్కొన్నారు. కేసవరంలో మల్లెసాగుపై రక్షాభారత్, సేవ్ ది చిల్డ్రన్ సంస్థలు మూడురోజులుగా రైతులకు ఇస్తున్న శిక్షణ గురువారంతో ముగిసింది. పంచాయతీ సెక్రటరీ మహేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి, పాపారావు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

ఓజిలి: మండలంలోని ఆర్మేనిపాడు ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ సభ్యుడు రవీంద్రరాజు, ఎంపీటీసీ సభ్యుడు రఘురామరాజు, సర్పంచ్ పోలయ్య, నేతలు కొండూరు వెంకటసుబ్బరాజు, సుకుమార్‌రాజు, ఈశ్వర్‌రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నేతలు

వెంకటగిరిరూరల్: పట్టణంలోని బంగారుపేట హరిజనవాడకు చెందిన గోనుగొడుగు వెంకటసుబ్బయ్య(45) అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. విషయం తెలిసి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి స్వంత నిధులు రూ.10వేలు మృతుని కుటుంబసభ్యులకు స్థానిక 1వ వార్డు కౌన్సిలర్ పేర్నేటి సుబ్బారావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అదేవిధంగా వైఎస్సార్ బీమా నగదు మరో రూ.10వేలను సచివాలయం అధికారులు బాబు, శ్రీనివాసులు అందజేశారు. కౌన్సిలర్ పేర్నేటి సుబ్బారావు, నేతలు కృష్ణయ్య, శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



బహుమతులు పంపిణీ చేస్తున్న జడ్జి అనూష

వెంకటగిరి(సైదాపురం): మహిళలు పురుషలతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని వెంకటగిరి జూనియర్ సివిల్‌జడ్జి అనూష పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని వెంకటగిరిలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. పట్టణంలోని రాణిపేటలో శ్రీనివాసన్ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. అనంతరం మహిళలకు నిర్వహించిన ప్రోత్సాహక పోటీల్లో బహుమతులను అనూష పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్స్ అనుపమ, స్వప్న, ఏపీఎం జమున, యూనియన్ బ్యాంకు మేనేజర్ సౌజన్య, శ్రీనివాసన్ సేవాసంస్థ ప్రతినిధి జైసింగ్, అలేఖ్య, కేశవులు పాల్గొన్నారు.

మహిళలు.. మహారాణులు



- నాయుడుపేట ప్రజాప్రతినిధులందరూ మహిళలే
- రాజకీయాల్లో మేటిగా రాణిస్తున్న మహిళా ప్రజాప్రతినిధులు

నాయుడుపేటటౌన్: మహిళలు అన్ని రంగాల్లో మేటిగా నిలుస్తూ రాజకీయాల్లో కూడ దీటుగా రాణిస్తున్నారు. నాయుడుపేటలో ప్రజాప్రతినిధులందరూ మహిళలే కావడం విశేషం. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అన్నింటా అగ్రస్థానం ఇస్తున్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కూడా మహిళలకే రాజకీయాల్లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ మొదలుకొని మండల ప్రజాపరిషత్, జెడ్పీటీసీలు సైతం మహిళ ప్రజాప్రతినిధులు కావడం విశేషం. అంతేకాదు నామినేటెడ్ పదవులు సైతం మహిళలకే అధికశాతం కేటాయిస్తూ మహిళాసాధికారతకు నాయుడుపేట మండలం ఆదర్శంగా నిలుస్తోంది. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ప్రతినిధుల మనోగతం..

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఇంజినీరింగ్ పట్టాపుచ్చుకున్న కటకం దీపిక..

సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య బీటెక్ పూర్తి చేసిన కటకం దీపికను చైర్‌పర్సన్‌గా ఏంపిక చేసి ఆమెకు పట్టాం కట్టారు. చైర్ పర్సన్‌గా ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి తనదైన శైలిలో మున్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నారు.

మోడల్ మున్సిపాలిటీకి కృషి..



నాయుడుపేటను మోడల్ మున్సిపాలిటీగా చేయాలన్న తపనతో తన సహ కౌన్సిలర్లందరిని కలుపుకుని పనిచేస్తున్నా. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న చేయూతతో నాయుడుపేట పురపాలక సంస్థను అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషిచేస్తున్నా.

కటకం దీపిక,
మున్సిపల్ చైర్ పర్సన్, నాయుడుపేట

పేదలను ఆదుకునేలా పనిచేస్తున్నా..



రాజకీయాల్లో మహిళల సత్తా చాటుతూ అధికారులు, ప్రజాప్రతినిధులను కలుపుకుని పేదలను ఆదుకునేలా పనిచేసున్నా. అందరి సహకారంతో జెడ్పీటీసీగా ఏకగ్రీవంగా ఎంపికయ్యా. జెడ్పీటీసీ పదవిని కూడా విజయవంతగా నిర్వహిస్తున్నా.

కట్టా జ్యోతిరెడ్డి,
జెడ్పీటీసీ సభ్యురాలు, మేనకూరు

ఎంపీపీ పదవికి వన్నె తెచ్చా



ఎంపీపీ పదవికి వన్నె తెచ్చేలా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నా. 2006, 2011 నాయుడుపేట ఎంపీపీగా పనిచేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేశా. ప్రస్తుతం నాయుడుపేట ఎంపీపీగా అభివృద్ధి విషయంలో ప్రత్యేక చొరవ చూపిస్తున్నా.

కురుగొండ ధనలక్ష్మి, నాయుడుపేట ఎంపీపీ

న్యాయం జరగాలంటే జగనన్నే రావాలి



వెదురుపట్టు వద్ద శంకుస్థాపనకు హాజరైన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

–ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

దొరవారిసత్రం: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి న్యాయం జరగాలన్నా, అన్ని సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలన్నా మళ్లీ జగనన్నే రావాలని స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం వెదురుపట్టు ఎస్టీ కాలనీ సమీపంలోని కాళంగి నదిపై రూ.12.30కోట్లతో బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపన పనుల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈప్రాంతంలో బ్రిడ్జి పూర్తయితే డీవీ సత్రం, సూళ్లూరుపేట మండలాల్లో పలు గ్రామాల ప్రజలు సులువుగా జాతీయ రహదారిని చేరుకుంటారన్నారు. మహిళలకు భరోసా కల్పిస్తూ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పాలన అందాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ మధురెడ్డి, జెడ్పీటీసీ రమేష్, నేతలు రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దయకర్‌రెడ్డి, బాబునాయుడు, పురుషోత్తం,సుబాన్, మౌళ, బాబులు పాల్గొన్నారు.

రూ.8.38 కోట్లతో రోడ్డుకు శంకుస్థాపన..

ఓజిలి: చిలమానుచేను గ్రామంలో రూ.8.38 కోట్లతో బీటీరోడ్డుకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం రోడ్డు నిర్మాణానికి సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. డీఈ చైతన్యకుమార్, ఏఈ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు పి.సాయిరాం, హంసవేణి, ఎంపీపీ అరుణారెడ్డి, మండల కన్వీనర్ హరనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్‌నాయుడు, మహిళ అధ్యక్షురాలు ప్రవీణా, వ్యవసాయ సలహామండలి చైర్మన్ వేణురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా నేతలు వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుబ్బరావుయాదవ్, హరనాథ్‌రెడ్డి, దామోదర్‌రాజు పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధే లక్ష్యం

సైదాపురం: నిరుపేదల అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఏపీఎం రాధ అన్నారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో గురువారం వైఎస్సార్ చేయూత కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాలుగు విడతలుగా మండలంలో 3,146 మంది లబ్ధిదారులకు రూ.5కోట్ల 37లక్షల నిధులను మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నిధులను విడుదల చేస్తారన్నారు. జెడ్పీటీసీ పోలయ్య పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



బహుమతులు అందజేస్తున్న అధికారిణులు

సైదాపురం: స్థానిక స్త్రీశక్తి కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం రాధమ్మ, ఏఓ హైమావతి బహుమతి ప్రదానం చేశారు. అనంతరం అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం శైలజమ్మ, సిబ్బంది ఇందిరమ్మ, రమణమ్మ, శ్యామల, ఆదిలక్ష్మి, శ్రీదేవి, భాగ్యమ్మ, వెంకటరమణమ్మ, రత్నమ్మ పాల్గొన్నారు.



విజయలక్ష్మిని సత్కరిస్తున్న టీచర్లు

చిల్లకూరు(చిట్టమూరు): చిట్టమూరు మండలం కొత్తగుంటలోని టీఎంఆర్ పాఠశాలలో శుక్రవారం గురువారం రెడ్ కలర్ డేతో పాటు మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో పాటు ఉపాధ్యాయినులు రెడ్ కలర్ డ్రస్సు వేసుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ విజయలక్ష్మి, టీచర్లను ఘనంగా సత్కరించారు.

సంక్షేమ పథకాలతో లబ్ధి



అధికారులతో చర్చిస్తున్న ఎంపీపీ

ఓజిలి: రాష్ట్రంలో సంక్షేమపథకాలతో పేదలకు లబ్ధి చేకూరుతుందని ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్యసమావేశాన్ని గురువారం ఎంపీడీఓ శ్రీనివాసులు నిర్వహించారు. వివిధ శాఖల్లో అమలవుతున్న పథకాలను ప్రజాప్రతినిధుల సమక్షంలో చర్చించారు. ఎంపీపీ మాట్లాడుతూ వేసవికాలంలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలన్నారు. తహసీల్దార్ నాంచారయ్య, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్‌నాయుడు, మీనాక్షి, ఈఓపీఆర్డీ మోహన్, ఏపీఎం నిర్మలమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుమన్‌రెడ్డి, ఏపీఓ ఉషారాణి పాల్గొన్నారు.

వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులుగా ధనుంజయరెడ్డి

వెంకటగిరి (సైదాపురం): వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకుడిగా కొడవలూరు ధనుంజయరెడ్డి నియమితులయ్యారు. ఆమేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలియజేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకుడిగా కొడవలూరు ధనుంజయరెడ్డిని నియమిస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానాబేగం

గూడూరురూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏడో అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానాబేగం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని డీఆర్‌డబ్ల్యూ మహిళా కళాశాలలో గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం మాట్లాడుతూ స్త్రీకి సహనం ఎంతో అవసరమని, మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి మురళీధర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.వి.సులోచనారాణి, న్యాయవాదులు పార్వతయ్య, కోటేశ్వరరావు, మహబూబ్‌బాషా, గాయత్రి, పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు నంబర్ల ఏర్పాటు

సూళ్లూరుపేట రూరల్: రానున్న ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు సిద్ధం చేశారు. ఇప్పటికే ఆర్డీఓ చంద్రముని పలుమార్లు సంబంధిత అధికారులతో ఎన్నికల కేంద్రాలపై సమావేశం నిర్వహించారు. శరవేగంగా ఎన్నికల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు సూళ్లూరుపేట మండలంలోని 74 పోలింగ్ కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. మండల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు నంబర్లను ఏర్పాటు చేసే పనులు పూర్తిచేశారు. సూళ్లూరుపేట రూరల్ పరిధిలో 191 నుంచి 200, 202 నుంచి 218, 220 నుంచి 221, 257 నుంచి 261 అలాగే పట్టణంలోని 201 నుంచి 219, 222 నుంచి 256 వరకు పోలింగ్ కేంద్రాల నెంబర్లు వేసి ఏర్పాటు చేశామని ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ పవన్‌కుమార్ తెలిపారు. అదే విధంగా బీఎల్‌ఓ పేరు, హోదా, మొబైల్ నెంబర్లు, సెక్టార్ అధికారులు, తహసీల్దార్ ఫోన్ నంబర్లను ఏర్పాటు చేశారు.

అత్యధిక మెజారిటీకి తోడ్పాటు అందించాలి



పరామర్శిస్తున్న రాజ్యలక్ష్మి

–మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరిరూరల్: వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమష్టిగా కృషిచేసి వెంకటగిరి నియోజకవర్గంలో పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమసానిగుంట పంచాయతీ వైఎస్సార్‌సీపీ కార్యకర్త నక్కల రామచంద్రయ్య, పోలయ్య, ఎంపీటీసీ మేకల సుమతి, లాలాపేటలో గ్రామంలో సొసైటీ ప్రెసిడెంట్ సతీమణి ఎం.రాజమ్మ, నక్కల ఓబులమ్మ, మాజీ ఎంపీటీసీ పోలయ్య కుమారుడు నివాసం వద్దకు వెళ్లి అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకుని వారిని పరామర్శించారు. పాళెంకోట మాజీ సర్పంచ్ గంగిరెడ్డి నివాసం వద్దకు చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, లాలాపేట పీఏపీఎస్ అధ్యక్షుడు భాస్కర్, నేతలు సదారెడ్డి, రమేష్‌రెడ్డి, గంగిరెడ్డి, చిన్నవెంకటసుబ్బయ్య, సుదర్శన్‌రెడ్డి, అంకయ్య, తిరుమల, పోలయ్య, రామచంద్రయ్య, మురళి పాల్గొన్నారు.

నేడు లక్ష బిల్వార్చన పూజలు

నాయుడుపేటటౌన్: అయ్యన్నరెడ్డి పాళెం గ్రామంలోని భగవతి మల్లికాంబ ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు అమాస నారాయణ తెలిపారు. ఆలయం వద్ద ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు అమ్మవారి సన్నిధిలో శివ సహస్ర నామాలతో లక్ష బిల్వార్చన పూజలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

కండలేరులో 9.557 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం 9.557 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 600 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 10, హైలెవల్ కాలువకు 120, లోలెవల్ కాలువకు 210 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



రాపూరు: గడప గడపలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మేరిగ మురళీధర్

– నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

రాపూరు: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు. రాపూరు సచివాలయం ఒకటిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నేదురుమల్లి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌తో కలిసి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి లబ్ధిదారులకు బుక్‌లెట్‌లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన అందించే శక్తి ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఉందని ప్రజలంతా ఆయన ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, తిరుపతి జిల్లా మైనారిటీ విభాగ కార్యదర్శి డాక్టర్ ఖాదర్‌బాషా, నేతలు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, మేడా సునీల్‌కుమార్‌రెడ్డి, ఎ మురళీమోహన్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి,రామోహన్‌రెడ్డి, లోకేష్, మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి జగన్‌కే సాధ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మద్దెలమడుగు వద్ద వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ రహితంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎందే అన్నారు. రాష్ట్ర ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో వైఎస్సార్‌సీపీ అధిక సీట్లు సాధించి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.



రాపూరులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత..

సైదాదుపల్లిలోని గడ్డం బుజ్జమ్మ మృతిచెందిందని వైద్యఖర్చులకుగాను ఆ కుటుంబ యజమాని గడ్డం సంజీవరెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.6 లక్షలు అంజేసినట్లు నేదురుమల్లి తెలిపారు.

సిద్ధం సభను విజయవంతం చేద్దాం

వెంకటగిరి(సైదాపురం): ఆంధ్ర రాష్ట్రంలో 175కు 175 స్థానాలు గెలుపే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న సిద్ధం సభ విజయవంతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో గురువారం వెంకటగిరి మున్సిపాలిటీలోని 25 వార్డు కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నేతలతో సమీక్షించారు. నేదురుమల్లి మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలో మేదరమెట్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా గ్రంథాలయసంస్థ చైర్‌పర్సన్ దొంతుశారద, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లు, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి యస్థానిబాషా, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, విప్ పి.లక్ష్మి, వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉప ఖజానా నూతన భవనం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట: డివిజనల్ ఉప ఖజానా కార్యాలయం నూతన భవనం ప్రారంభంతో ఉద్యోగులకు, ప్రజలకు సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో రూ.1.08 కోట్ల నిధులతో కొత్తగా నిర్మించిన ఉప ఖజానా కార్యాలయ భవనాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు. లక్షల మంది ఉద్యోగులకు సత్వర సేవలు అందేందుకు వీలుగా వుంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసమే పనిచేస్తున్నారని చెప్పారు. అనంతరం నాయుడుపేట–విన్నమాల రోడ్డు మార్గాన్ని ఎమ్మెల్యే కిలివేటి పరిశీలించారు. ఎంపీపీ కె.ధనలక్ష్మి, చైర్‌పర్సన్ దీపిక, లక్ష్మీనారాయణరెడ్డి, మాధవరెడ్డి, డివిజనల్ సబ్ ట్రెజరీ అధికారి తేజోవతి, వైస్ చైర్మన్ వెంకటక్రిష్ణారెడ్డి, కౌన్సిలర్లు దారార వి, పాలేటి నాగార్జున, షేక్ షబ్బీర్, అశోక్, బైన మల్లికార్జున్‌రెడ్డి, కె.జయరామయ్య, చంద్రారెడ్డి, లక్ష్మయ్య, భావన్ అనదీప్ పాల్గొన్నారు.

పరామర్శ

ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గురువారం అన్నమేడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత సన్నరెడ్డి విజయులురెడ్డిని పరామర్శించారు. విజయులు రెడ్డి భార్య సన్నారెడ్డి పావనమ్మ ఈనెల 4 తేదీ మృతిచెందారు. ఎమ్మెల్యే అన్నమేడు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి పావనమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

సన్మానం



వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని సన్మానిస్తున్న సంస్థ ప్రతినిధులు

గూడూరురూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మహిళా వైద్యులు, హెడ్ నర్స్‌లను గురువారం ప్రగతి సేవా సంస్థ ఘనంగా సన్మానించింది. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, డెర్మటాలజిస్ట్ డాక్టర్ రేణుకాదేవి, చిన్నపిల్లల వైద్యురాలు డాక్టర్ పి.ప్రసూన, నర్సింగ్ సూపరింటెండెంట్ పి.విజయ, టి.విజయలక్ష్మిలను సత్కరించారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, డాక్టర్లు చంద్రహాస్, రాజా, ఆర్ ఎంఓ సందీప్, సంస్థ సభ్యులు జి.చంద్రశేఖర్, ప్రభాకర్, కరిముల్లా, ప్రభాకర్, పెంచలయ్య, మునిప్రసాద్, కుమార్‌నాయుడు, వెంకటేశ్వర్లు, మౌలా, సాయి పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



కవాతు నిర్వహిస్తున్న బీఎస్‌ఎఫ్ దళాలు

నాయుడుపేటటౌన్: ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా వారి ఓటును వినియోగించుకోవాలని నాయుడుపేట అర్బన్ సీఐ శ్రీనివాస్ రెడ్డి కోరారు. పట్టణంలో గురువారం బీఎస్‌ఎఫ్ జవాన్లతో ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తుతో పాటు సమస్యాత్మక కేంద్రాల వద్ద పారా మిలటరీ దళాలు పర్యవేక్షిస్తుంటాయన్నారు. ప్రజలు నిర్భయంగా వచ్చి ఓటు వేసుకోవాలని తెలిపేందుకే కవాతు జరిపినటట్మాయన పేర్కొన్నారు.